# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 114 | వరంగల్ | మంగళవారం, 13 జనవరి 2026 | పేజీలు : 02


## యాకాంతరావుకు ఎమ్మెల్యే పరామర్శ



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** ఇటీవల అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పాలకుర్తి మాజీ సర్పంచ్ యకాంతరావును పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సహాయం ఎప్పుడైనా అందిస్తామని భరోసా ఇచ్చారు. బ్లాక్ అధ్యక్షులు సత్యనారాయణ, మండలాధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.

### పదవులు, పనులు అమ్ముకునే వారు

# ఓట్ల కోసం వస్తున్నారు

- ఘనపూర్ ను మున్సిపాలిటీ చేశాను
- మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 50 కోట్ల నిధులు
- పనులు, పథకాలు, పదవులను అమ్ముకున్నవారు
- మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ ను గెలిపించాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్దే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నానని నా లక్ష్యం నెరవేరాలంటే నియోజకవర్గ ప్రజల సహకారం కావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో 7 కోట్ల రూపాయలతో పలు కాలనీలలో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే గా అవకాశం కల్పిస్తే స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం ఘనపూర్, శివునిపల్లి, చాగల్ గ్రామాలను కలిపి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఏర్పాటు చేసినట్లు అందుకు సంబంధించి 25జనవరి 2025 రోజున ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డివో వెంకన్న, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### జాతీయ రోడ్డు భద్రతా

# మాస ఉత్సవాలు

**పాలకుర్తి వాణి, జనగామ :** జాతీయ రోడ్డు భద్రతా మాస ఉత్సవాలలో భాగంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జనగామ రవాణా శాఖ కార్యాలయ ఆవరణలో యువతి యువకులకు రోడ్డు భద్రత అవగాహన నిర్వహించారు. రవాణా శాఖ అధికారులు మాట్లాడుతూ.. దేశానికి యువ యువశక్తి చాలా ముఖ్యమని మరియు ప్రమాద మరణాలలో ఎక్కువ యువశక్తి నష్టపోతున్నారని, అందుకుగాను అందరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ యువశక్తిని కాపాడుకోవాలని సూచించారు. రవాణా శాఖ ఏ ఎం వి ఐ మహేష్ గౌడ్, ఏ ఎమ్ వి ఐ శ్వేతా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# పెండింగ్ క్లియర్ చేయండి

- హాస్టల్ లను సందర్శించండి
- మినీ మేడారానికి ఏర్పాట్లు చేయండి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రజల సమస్యలను తీర్చడానికి అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్బంగా.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను విన్నవించుకునేందుకు వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వారు ఇచ్చిన దరఖాస్తులను తీసుకోని సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేసారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి... 43 దరఖాస్తులు రాగా.. వాటిని సంబంధిత శాఖ అధికారులకు తగు చర్యలు తీసుకోవాలన్నారు.



## రాష్ట్ర స్థాయి లో రబ్బీ ఛాంపియన్స్ గా నిలిచిన

# జనగామ జిల్లా జట్టు

పాలకుర్తి వాణి, జనగామ : ఈ నెల 11న హైదరాబాద్ లోని బోయినపల్లి స్కైకింగ్స్ ఫుట్ బాల్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణా రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ (అండర్ 15) బాలురా రబ్బీ 7s ఛాంపియన్ షిప్ లో జనగామ జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించింది. జనగామ మరియు నల్గొండ జిల్లా జట్లు (2010) స్కోర్ల తేడా తో జనగామ జిల్లా జట్టు గెలుపొందింది. గెలుపొందిన జనగామ జిల్లా జట్టుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య గారు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమం లో వివిధ జిల్లా ల కార్యదర్శులు గణేష్ గారు మెదక్, అబ్బయ్య గారు నిజామాబాద్, తరుణ్ గారు సూర్యాపేట, రఘు గారు ఖమ్మం పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి లో ఛాంపియన్స్ గా నిలిచినా జనగామ జిల్లా జట్టు క్రీడాకారులను జనగామ జిల్లా రబ్బీ అసోసియేషన్ అధ్యక్షులు దొంతమల్ల గణేష్ గారు, ఉపాధ్యక్షులు బాలబోయిన నరేష్ గారు, జాయిన్ సెక్రటరీ రావుల కుమారస్వామి ట్రెసిరార్ జోడు సంతోష్ గారు క్రీడాకారులను మరియు కోచ్ బాలబోయిన సందీప్ గారిని అభినందించారు.

## జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** భారతదేశ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ - వరంగల్ (తెలంగాణ) సహకారంతో పాలకుర్తి మండల కేంద్రంలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద గారి ఆశయాలను యువతలో విస్తృతంగా ప్రచారం చేయడం, యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయడం లక్ష్యంగా పలు అవగాహన కార్యక్రమాలు, ఉపన్యాసాలు, యువజన ప్రేరణాత్మక కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకి రామ్,సబ్ ఇన్స్పెక్టర్ దూలం పవన్ కుమార్, ఎం.ఈ.ఓ నర్సయ్య కమ్మగాని నాగన్న గౌడు,ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్, సలేంద్ర సోమన్న వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, యువ చైతన్య యూత్ సభ్యులు గ్రామ యువత, విద్యార్థులు పాల్గొన్నారు.






## వివేకానందా మాటలు స్ఫూర్తిదాయకం

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** స్వామి వివేకానందుడి మాటలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిస్తాయని అదనపు డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు. స్వామి వివేకానంద జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించారు. అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, శ్రీనివాస్, ఏసీపీలు డేవిడ్ రాజు, జాన్ నర్సింహులు, నాగయ్య, అంతయ్య, ఆర్.ఐ లు స్పర్జన్ రాజ్, శ్రీధర్, సతీష్, చంద్ర శేఖర్, ఇన్స్ స్పెక్టర్ మల్లయ్య, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఎస్సై జాతర పనుల పరిశీలన



**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** గంట్లకుంట ఏనే రామస్వామి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఆదివారం ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్, సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మీ పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. జాతర ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది గ్రామంలో అంగరంగ వైభవంగా జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. చెరుకు సత్యం, కన్నె సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత గ్యాస్ కనెక్షన్లు సద్వినియోగం చేసుకోవాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రధాన మంత్రి ఉజ్వల యోజన గ్యాస్ ఉచిత కనెక్షలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె శ్రీ షణ్ముఖ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత బుర్ర కుమార్ గౌడ్ అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్ అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డు, బ్యాంకు అకౌంటు, జిరాక్స్ కాపీలతోపాటు మూడు పాస్ ఫోటోలు, అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు అందజేయాలని అన్నారు. కార్యక్రమంలో షణ్ముఖ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు బుర్ర అనిల్ కుమార్ గౌడ్, మహిళలు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**పాలకుర్తి వాణి, జనగామ:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341